# ముసిలోడు

రచన:
శ్రీ డి. కృష్ణా

శ్రావణ మేఘాలు దట్టంగా మబ్బులు కమ్ముకొన్నాయి. సన్నటి జల్లులతో ప్రారంభమయిన వాన కుంభపోతగా మారింది. దానికి తగ్గట్టు హోరుమంటు చలిగాలి నరాలు జివ్వెత్తి వొణికిపోతూంది శరీరం, ముసిలోడు భాదగా మూల్గాడు. కుషించిన దేహంతో చలికి గడగడ వణికి పోతున్నాడు. పాపం! చిరుగులు పడ్డ దుప్పటి పదేళ్ళనుండి పెచ్చ దనాన్నిచ్చిన దుప్పటి ఈనాడు తన నిస్సహాయతను వెలిబుచ్చి చలి రాక్షసికి తలవొగ్గేసింది. టెంకాయ పీసు పరుపు కుట్లు పగిలి పీసు జారిపోయింది పోగా మిగిలింది మిట్టపల్లాలుగా, ఎగుళ్ళు దిగుళ్ళు, పడిపడక ఎముకలు కొట్టుకుంటున్నాయి.

ముసిలోడి వయసు సుమారు ఎనభై సంవత్సరాలుంటుంది. ఇప్పటికి ఆ వ్యాధే రాకుంటే ఊత కర్ర తీసుకోని పంట పొలాల్లో తిరిగుండేవాడే. టెంకాయ తోపుకి మిరపతోటకీ కావలికాసి ఉండేవాడే. రెండేళ్ల క్రితం మామిడితోపు కాపలా కాశాడు. మామిడి పండు ముక్క పోలేదు. ఏ పంట దగ్గరయినాసరే ముసిలోడున్నాడంటే ముక్క కూడ పెట్టేవాళ్ళు కాదు ఆ అయిదార్లలో.

ముసిలోడి ఆస్తిమాత్రం ఏం తక్కువకాదు. ఎంత తక్కువన్నా ఏభై వేల రూపాయిలచేసే భూసితి. మూడు నాల్గు బావులు, కొబ్బరితోట, మామిడితోట యిత్యాది 'అ'కారం పలికేంత ఆస్తి. ముసిలోడికి పెత్తనం చేతికొచ్చేసరికి పాతికేళ్లు కుర్రాడు. వయస్సులో బాగ తిరిగాడు. నలుగురినేస్తగాళ్ళను చేర్చుకొని బాగతినిపించాడు, వయస్సులో కావాల్సిందానికంటే ఎక్కువే అనుభవించాడు అడిగేవాళ్లు లేదు గనుక! ఇష్టముంటే అలా పొలాల వేపువెళ్ళడం లేదా తుపాకి చేత పుచ్చుకుని కుక్కనోదాన్ని వెంటేసుకొని అడివికి వెళ్ళి యే అరరాత్రికోగాని తిరిగి వచ్చేవాడుకాదు. వస్తే రెండు మూడు కుందేల్లో, అడవి పిట్టలో, కంజులో, వేటాడి తీసుకొచ్చేవాడు. ఆ రావడం రావడం ఏ కుడుచుకతే దగ్గరకో వెళ్ళి వండి పెట్టమనేవాడు. ఇంట్లో ముసిలోడి తల్లి ఆ రాత్రంత కొడుకు రాకకు కాచుకూర్చునేది. కాని ఆమె నిరీక్షణ మరుసటి రోజు మధ్యాహ్నానికిగాని ఫలించేదికాదు. వస్తానే తల్లి ఏడ్చి మొత్తుకొనేది. నీకేం తక్కువనిరా యింటి మొఖం పెట్టవు. ఈ ఆస్తంతా ఎవరికోసం నీకోసం కాదా! హాయిగా పెళ్ళి చేసుకోని ఓయింటి వాడవైతే నే కళ్లుమూస్తానంటు రాగాలుతీసి ఏడ్చేది. ముసిలోడు ఏదో జవాబుచెప్పి మెల్లగా జారుకొనేవాడు. తర్వాత రెండు మూడు దినాలుకుగాని వచ్చేవాడుకాదు. ఒకోసారి తప్ప తాగి నడిరేయి పంచలోపడి మూల్గుతుంటే ముసిలోడి తల్లి పాలేరు సహాయంతో యింట్లోకి పట్టించి పడుకో బెట్టేది.

ఇక మరికొన్నాల్లు పడుపుకత్తెల్ని ఇంట్లోకే తెచ్చిపెట్టుకొనేవాడు. తల్లినోరు త్తితే చేయి చేసుకొనేవాడు. ఓ సారి ఓ నారాంగన విందుకు పిలిచింది. ముసిలోడు వెళ్ళి విందు భోజనం తిన్నాడుకూడ. అంతే కడుపులో ఏదో త్రిప్పటం మొదలెట్టింది. వాంతులు భేదులు ఏలాగో వైద్యుని సహాయంతో బ్రతికి బయట పడగలిగాడు, అది విషప్రయోగమయినా మందు శక్తి క్షీణించడంతో ప్రాణాపాయం లేంపోయింది. దాంతో జారిణిల పొత్తు పూర్తిగా మానుకొన్నాడు.

పెళ్ళి నిశ్చయమైంది. అప్పటికి ముసిలోడి వయస్సు ముప్పైఐయిదు దాటిపోయింది. వయస్సుతోపాటు ఆస్తి హరించుక పోయింది.

ముసిలోడి సంసారం పెరిగింది. నలుగురు కొడుకులు పెళ్ళయిపోయేసరికి ముసిలోడు మిగిల్చిందల్లా పదెకరాల కొండ్రచేను, ఎకరం మాగాణి. ఆచేత యిచేత అప్పులు ఆదాయానికి మించిన అవసరాలు ఖర్చులతో కుటుంబములో స్పర్ధలు పెంచుకొన్నారు. వాటాలు పంచుకోని, అడ్డు గోడలు వేసుకున్నారు.

ముసిలోడి వాటాకు దక్కింది నగలమూట. వాటిని చూసుకొనైన తన్ను పూవుల్లో పెట్టి పూజిస్తారనే నమ్మకం. అందుకే వాటాల పంపకాల సమయంలో నగల మూటతనకే కావాలంటు నిక్కచ్చిగా చెప్పేడు. పితృభక్తి, గౌరవముతో ముసిలోడి మాట ఏ పుత్రుడు కాదనలేదు.

నగల మూట వస్తుందన్న మోజుతోనైతేనేం తండ్రి అన్న గౌరవంతోనైతేనేం పనిచేసి పెట్టుకున్నంతలో బాగానే ఆదరించారు.

కాని దురదృష్ట వశాత్తు ముసిలోడికి కాళ్లుచేతులు పడిపోయాయి. కీళ్లుపట్లు తప్పయి వృద్ధాప్యంతో కుషించిన శరీరం నిస్సత్తువతో, నీరసంతో ఆట బొమ్మల తయారైంది. కళ్ళకు చూపానటంలేదు ముసిలోడు ఎడ్చుకొన్నాడు "యిన్నేళ్ళయినా పైనుండి పిలుపు రాలేదే అరే! భగవంతుడా అంటు వాపోయాడు." కానీ జీవన్నాటకం పూర్తిగా ముగియందే పిలుపెలా వస్తుంది? ముసిలోడి [illegible]

# దైవోపహతుడు

♦ రచన: శ్రీ తుమ్మిశెట్టి రామారావు ♦

యథావిధంగానే రాము, భాస్కర్ సముద్రతీరానికి వచ్చారు. 'బీచ్' జనసమూహంగావుంది. అక్కడక్కడ ప్రేమికులు సంభాషణాంతరంగాల్లో మునిగి తేలుతున్నారు. కేరింతలు, కేకలు వినబడుతున్నాయి. రాము, భాస్కర్ నిర్మానుష్యంగా వున్నచోటికివచ్చి కూర్చున్నారు. అలలవైపు చూస్తున్నారు.

'ఏరా! రామూ సరళను నీవు గాఢంగా ప్రేమిస్తున్నావట, నిజమేనా?' భాస్కర్ ప్రశ్నించాడు. భాస్కర్ ఇలా అడగడంలో ఆశ్చర్యమేమీ లేదు. ఎందువల్లనంటే స్నేహితులిరువురిమధ్య రహస్యాలకు తావే లేదు. అవునన్నట్టు అంగీకారాన్ని సూచించాడు రాము.

భాస్కర్ అయోమయంలో పడిపోయాడు. ఎందుచేతనంటే, రాము అసలు కన్నెపిల్లలవైపు కన్నెత్తి చూడడు. ఈ మూడేళ్ల సహచర్యంలోను, రాము సంగతంతా తనకు తెలుసు. కాని రాము సరళల ప్రేమ కలాపం మాత్రం ఇంతవరకు తనకు తెలియదు. ఐదు నిముషాలపాటు ఇద్దరిమధ్యా ప్రశాంతత తాండవించింది.

మళ్ళీ భాస్కరే అందుకున్నాడు. 'చూడు రాము, మీవివాహాన్ని సరళతండ్రి సుతరామూ ఒప్పుకోడు. ఒకే వూరివాడనగు నాకు అతనిగురించి తెలియందేమీ లేదు. పంతాలు, పట్టింపులుగల మనిషి. పైగా కులాంతర వివాహాన్ని అంగీకరించడు. ఏమంటావ్' అన్నట్లు రామూ వంక చూశాడు భాస్కర్.

ఏమోరా భాస్కర్! 'సరళమాత్రం నన్ను దైవంలా చూస్తూవుంది. తన ప్రాణప్రియునిగా ఆరాధిస్తానంది. తన అభిప్రాయానికి అడ్డుచెప్పేవా రెవరూ లేరంది. వాళ్లనాన్నను మా పెళ్ళికి ఒప్పిస్తానంది. నన్నువిడచి క్షణంకూడ బ్రతకలేనని చెప్పిందిరా' అన్నాడు రాము.

కొంతసేపు మౌనంగా ఊరుకొని, 'భాస్కర్ నాకేదైనా ఐడియా చెప్పరా! నన్నేం జేయమంటావో చెప్పు' అన్నాడు రాము. ఆమాటలకు భాస్కర్ చిరునవ్వు నవ్వుకున్నాడు.

చివరకి ఇలా అన్నాడు. 'ఏం తెలియనివాడివి, ఎందుకీ ప్రేమాయణంలో పడ్డావురా?'

సరేలే. సరళ నిన్ను మనసారా ప్రేమిస్తున్నది గదా? ఎలా జరిగేది, అలా జరక్క తప్పదు. 'మేరేజెస్ ఆర్ మేడ్ ఇన్ హెవెన్' అని వేదాంతిలా చెప్పేడు భాస్కర్.

బాలభానుడు వుదయాద్రికేగాడు. సంధ్య చీకటులు ముసురుతున్నాయి. 'బీచి'లో జనం పల్చబడ్డారు. 'ఇక రూంకి వెళదామా? రామూ!' అన్నాడు భాస్కర్. అప్పటిదాకా రాము ఈలోకంలో లేడు. సరే నన్నాడు రాము. ఇద్దరూ, రూంకి బయలుదేరారు.

ఆరాత్రి రాముకి ఏమీ చదవ బుద్ధి కాలేదు. పెందిలాడే భోంచేసి పక్కెక్కేసాడు. భాస్కర్ మాత్రం తన కార్యక్రమం కొనసాగించి పదింటికి ముగించి పడుకున్నాడు. ఉదయం నాల్గింటికి లేచాడు భాస్కర్. రాముని లేపుదామనుకొన్నాడు. రాము ముసుగుతన్ని పడుకోడంచూసి లేప బుద్ధికాలేదు తనకు. భాస్కర్ దినచర్య ప్రారంభించాడు.

'టెలిగ్రాం' అన్న పోస్టుమేన్ కేకతో భాస్కర్ బయటకు వచ్చాడు. అది రామూకివచ్చిన టెలిగ్రామే. భాస్కర్ విప్పిచదివాడు. అందులో ఇలావుంది. 'ఫాదర్ సీరియస్ స్టార్ట్ రామూ ఇమిడీయట్లీ.'

రామూకి నెత్తిమీద పిడుగుపడినట్లయింది. నిద్రమత్తు వదలిపోయింది. కర్తవ్యం గోచరించక తెల్లబోయి చూస్తున్నాడు. ఏరా? రామూ ఇంకా అలా కూర్చు

---

కూర్చునేందుకు ఎవరికి వోపిక లేకపోయింది. ముసిలోడి మలమూత్రాలను పరిశుభ్రంచేసేంత సేవా పిపాస ఎవరికీలేదు.

ముసిలోడు మగత నిద్రలో వలే ఏవేవో కూస్తూంటాడు. ఒకేవేపు వత్తిగిలి పడుకోలేడు ఐయిదు నిముషాలకోసారి పడుకోబెట్టాలి. ఆకలికి అంబలో, పాలో తాగించాలి. ఇంతచేసె వోపిక, చేయాలనేధ్యాస, చేసేందుకు వాళ్ళకు వ్యవధి చిక్కేదికాదు. చిక్కిన యీ ముసలి పీనుగతో వేగుతూ కూర్చుంటే వాళ్ళ పనులు జరగవు. అందువల్ల లాభించేదేదో ముందే లాక్కున్నారు. ఇక వాళ్ళకి ముసిలోడితో నిమిత్తంలేదు.

ముసిలోడు ముసిరే యీగలతో మూగనోయిన మాటలతో, మురికి కూపంలో ఆదరణకు అప్యాయతకు నోచుకోలేక బాధగా మూలుతున్నాడు. అయినా ముసిలోడి హృదయంలో తన్నాదరించేవాళ్లు, ఆదుకొని అప్యాయతగా చూసే వాళ్లు చాలామందే వున్నారు. తన కొడుకులు తన్నెంతో ప్రేమిస్తున్నారనే ఆశ మాత్రం లేకపోలేదు. ఆ తృప్తే ముసిలోడ్ని యిన్నాళ్లు జీవింపజేసింది.

* * * *

శ్రావణ మేఘం ఘర్జించింది. తళుక్కుమని మెరపు మేఘాలమాటు దాగిపోయింది. ముసిలోడి చలిబాధ మరి ఎక్కువైంది. బాధగా మూల్గుతున్న స్వరము గళాన్ని ఆగిపోయింది. చిరుగులుపడ్డ దుప్పటి వెలవెలవోయింది. చిరుదివ్వె కొలుగుతీసింది.